---

# దేవదుందుభులతోడ తేటతెల్లమైనాడు

దేవదుందుభులతోడ తేటతెల్లమైనాడు సేవించరో ఇదే వీడే సింగారదేవుడు

బంగారుమేడలలోన పన్నీటమజ్జనమాడి అంగము తడి యొత్తగా అదే దేవుడూ
ముంగిట బులుకడిగిన ముత్యమువలె నున్నాడు కుంగని రాజసముతో కొండవంటి దేవుడూ

కాంతులుమించిన మాణికపు తోరణముకింద అంతటా కప్పురము చాతుకదే దేవుడు
పొంతల నమృతమే పోగైనట్టున్నవాడు సంతతము సంపదల సరిలేని దేవుడు

తట్టుపుణుగు నించుక దండిసొమ్ములెల్లాబెట్టి అట్టేలమేల్మంగ నరుతగట్టి
నెట్టన నమ్మినవారికి ధానమైనున్నవాడు పట్టపు శ్రీవేంకటాద్రి పతియైన దేవుడు

www.telugulyrics.org